క్లుప్తంగా

శ్రీవారికి పట్టు వస్త్రాల సమర్పణ



శ్రీవారికి సమర్పించేందుకు పట్టు వస్త్రాలు తీసుకు వస్తున్న అర్చకులు

కొమ్మాది: రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం వారాంతపు పూజలు వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీవారిని ప్రత్యేకంగా అలంకరించేందుకు మంగళవాయిద్యాల నడుమ టీటీడీ అర్చకులు పట్టు వస్త్రాలు తీసుకుని వచ్చారు. శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు.

నేత్రపర్వం.. గాయత్రీదేవి ఆలయ వార్షికోత్సవం



గాయత్రీదేవి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న నాయకులు రాంబాబు, లక్ష్మణరావు

పద్మనాభం:బుద్దివలస–అగ్రహారం పంచాయతీ లింగన్నపేటలో మూడు రోజుల నుంచి జరుగుతున్న గాయత్రి ఆలయ పదో వార్షికోత్సవాలు శుక్రవారంతో ఘనంగా ముగిశాయి. గాయత్రి, లలితా, దుర్గాదేవి విగ్రహాలకు పంచామృతాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవార్లను ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, సర్పంచ్ పిన్నింటి సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు కోన రమణ తదితరులు దర్శించుకుని పూజలు చేశారు.

ప్రతీ దరఖాస్తుకు రశీదు తప్పనిసరి

జెడ్సీ కనకమహాలక్ష్మి



మాట్లాడుతున్న జెడ్సీ కనక మహాలక్ష్మి

మధురవాడ: సచివాలయానికి వచ్చిన ప్రతి దరఖాస్తు, ఫిర్యాదుకు కచ్చితంగా రసీదు ఇచ్చి, నిర్ణీత సమయంలోపు పరిష్కరించాలని జీవీఎంసీ మధురవాడ జోన్–2 కమిషనర్ కొట్యాడ కనకమహాలక్ష్మి ఆదేశించారు. జోనల్ కార్యాలయంలోని ఆమె చాంబర్‌లో సచివాలయ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సచివాలయ మ్యాపింగ్, సిటిజన్స్ అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు చేశారు. క్రమం తప్పకుండా స్పందనను నిర్వహించాలన్నారు. పబ్లిక్ హెల్త్, రెవెన్యు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

తగరపువలస: భీమిలి రోడ్డులో జీరుపేట వద్ద ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంపై ఎస్ఐ గంటా హరీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితుల ఫిర్యాదు ప్రకారం రేఖవానిపాలెం పంచాయతీ మరడపాలేనికి చెందిన చిల్ల అరుణ్‌కుమార్ తన సోదరి సరగడ కుమారి కలిసి భోగాపురం మండలం చెరకుపల్లికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, జీరుపేట వద్ద ఎదురుగా వేగంగా వస్తున్న మారుతీకారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కా, తమ్ముళ్లకు గాయాలు కావడంతో సంగివలస అనిల్ నీరుకొండ ఆసుపత్రికి తరలించారు.

జగనన్నపైనే అందరి నమ్మకం

- సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి
- పార్టీ క్యాడర్‌కు ఎమ్మెల్యే ముత్తంశెట్టి దిశానిర్దేశం



మధురవాడ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి, చిత్రంలో పరిశీలకుడు బాలరాజు

ఆనందపురం: రాష్ట్రంలోని ప్రజలందరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పైనే నమ్మకం పెట్టుకున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. వారి ఆశలకు అనుగుణంగానే పాలన సాగుతోందన్నారు. మండలంలోని బాకురుపాలెంలో నాయకులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ ఇంటి ముంగిటకే అందుతున్నా, ఇంకా పకడ్బందీగా అమలు జరపాలనే ఉద్దేశంతోనే గృహ సారథుల వ్యవస్థను ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. వలంటీర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని గృహ సారథులు ముందుకు సాగాలన్నారు. రాబోయే ఎన్నికలలో 175 అసెంబ్లీ స్థానాలకు 175 స్థానాలను గెలవడమే లక్ష్యంగా పార్టీ క్యాడర్ పనిచేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న జగన్ మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసుకుంటేనే సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరుగుతాయన్నారు. రాష్ట్రంలో ఉన్న వివిధ పార్టీలు జగన్ మోహన్ రెడ్డిని ఒంటరిగా ఎదుర్కొనలేక పొత్తుల పేరుతో ముందుకు వస్తున్నాయని, అందరూ అప్రమత్తంగా ఉండి వాటిని చిత్తు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గృహ సారథుల విధులను వివరించారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు పసుపులేటి బాలరాజు మాట్లాడుతూ నియోజక వర్గంలో పార్టీ ఎంతో పటిష్టంగా ఉందని, ప్రతిపక్షాలు ఇక భీమిలిలో పోటీ చేయడానికి వెనకాడుతున్నాయని అన్నా రు. నాయకులు, కార్యకర్తలు మరింత కష్టపడి రానున్న ఎన్నికలలో ఘన విజయాన్ని అందించాలన్నారు. ముందుగా దివంగతనేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బంటుబిల్లి మణిశంకర నాయుడు, వైస్ ఎంపీపీలు పాండ్రింకి శ్రీను, బొట్టా ధనలక్ష్మి, పార్టీ సీయూసీ సభ్యుడు కాకర్లపూడి శ్రీకాంత్‌రాజు, డోల దేవుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత చేరువ చేసేందుకే..

మధురవాడ: వైఎస్సార్ సీపీ, ఏపీ ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ చేయడానికే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల వ్యవస్థను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, భీమిలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు చెప్పారు. మధురవాడ వాంబే కాలనీలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన జీవీఎంసీ 7, 8 వార్డుల గృహ సారథులు, సచివాలయ కన్వీనర్ల సమావేశంలో వారు మాట్లాడారు. సచివాలయ వ్యవస్థను పీఎం నరేంద్ర మోదీనే ప్రశంసించారన్నారు. వలంటీర్లు, గృహ సారథులు అంతా కలసి ప్రభుత్వ పథకాలు కింది స్థాయి వరకు మరింత సమర్థవంతంగా తీసుకువెళ్లాలని చెప్పారు. వారి విధులు, పనిచేసే విధానంపై వీడియో ద్వారా వివరించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు, సీనియర్ నాయకులు గుడ్ల పోలిరెడ్డి, చెన్నా దాసు, అల్లాడ ఉమామహేశ్వరరావు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు పీకేఎం పాత్రుడు,కె. రామారావు, రజని, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాకురుపాలెం సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

టార్గెట్ బాల్ విజేత ఏయూ జట్టు



విజేతగా నిలిచిన ఆంధ్రా యూనివర్సిటీ జట్టు

కొమ్మాది: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల టార్గెట్ బాల్ పోటీల ఫైనల్స్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టు అత్యధిక పాయింట్లు సాధించి టోర్నమెంట్ విజేతగా నిలిచింది. శుక్రవారం జరిగిన ఫైనల్స్‌లో ఆతిథ్య విశ్వవిదాలయం జట్టు రన్నరప్‌గా ద్వితీయ స్థానంలో నిలిచింది. దాదాపు దేశంలో అన్ని రాష్ట్రాల నుండి 29 జట్లు ఈ పోటీల్లో పాల్గొనగా ప్రారంభం నుండి ఆంధ్ర, గీతం యూనివర్సిటీల జట్లు ప్రతిభ చాటుతూ వరుస విజయాలతో ముందుకు సాగాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టు రాజస్థాన్‌కు చెందిన ఓపీజేఎస్ యూనివర్సిటీ జట్టుపై 34–8 స్కోర్‌తో విజయాన్ని నమోదు చేయగా, ద్వితీయ స్థానం కోసం జరిగిన పోటీల్లో గీతం జట్టు, ఉత్తరప్రదేశ్‌కు చెందిన జీఎల్ఏ యూనివర్సిటీ జట్టుపై 15–9 స్కోర్‌తో విజయం సాధించి రన్నరప్‌గా నిలిచింది. ఓపీజేఎస్ యూనివర్సిటీ తృతీయ స్థానంలో, జీఎల్ఏ యూనివర్సిటీ నాల్గవ స్థానంలో నిలిచాయి. గీతం కార్యదర్శి ఎం. భరద్వాజ్, గీతం ప్రో. వైస్ చాన్స్‌లర్ ప్రొ.వై. గౌతమ్‌రావు, భారతీయ టార్గెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సోను శర్మ విజేతలకు బహుమతులు అందజేశారు.

కొండపేటలో పగిలిన పైప్‌లైన్



చిట్టివలస జెడ్పీ హైస్కూల్ వద్ద పైప్‌లైన్ పగిలి చెరువులా మారిన దృశ్యం

తగరపువలస: భీమిలి పట్టణ ప్రజలకు తాగునీరు సరఫరా చేసే పైపులైన్ ఈ సారి కొండపేటలోని చిట్టివలస జెడ్పీహైస్కూల్ ముందు గురువారం రాత్రి పగిలిపోయింది. చిట్టివలస–కొండపేట పంప్‌హౌస్ నుంచి భీమిలిలోని కృష్ణాకాలనీ, భీమిలి–కొండపేటలలో 450, 800 కేఎల్ రిజర్వాయర్లకు పంపింగ్ చేస్తున్న గ్లాస్ రీయిన్‌ఫోర్స్ పైపులైన్ ఒత్తిడి కారణంగా పగిలిపోయింది. దీంతో చావుల మదుం కార్మికవాడ, సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహం వైపు వేలాది లీటర్ల తాగునీరు వరదలా ప్రవహించింది. దీంతో ద్విచక్రవాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగింది. కార్మికవాడ వైపు ఇళ్లలోకి నీరు చేరింది. గత నెల 29 నుంచి మూడు రోజుల పాటు భీమిలి రోడ్డులో దెయ్యాల మర్రిచెట్టు, బ్యాంకు కాలనీలోని కుంచాలమ్మ ఆలయం వద్ద ఇదే పైపులైన్‌కు మరమ్మతులు చేశారు. తరువాత గణేష్ థియేటర్ కూడలి వద్ద వారం రోజులు మరమ్మతులు చేశారు. తరచూ ఈ పైపులైన్ పలుచోట్ల పగిలిపోతున్నందున భీమిలి పట్టణానికి తాగునీరు అందించేందుకు సిబ్బంది రాత్రిపగలు శ్రమపడి మరమ్మతులు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ సమయం, డబ్బులు వృథా అవుతున్నాయని, దీనికి ప్రత్యామ్నాయంగా కొత్తపైపులైను వేసి నిరంతర తాగునీటి సరఫరాకు కృషి చేయాలని భీమిలి పట్టణ ప్రజలు కోరుతున్నారు.

భోజన పథకాన్ని పరిశీలించిన ఎంఈవో



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో బాలామణి

కొమ్మాది: జీవీఎంసీ 4వ వార్డు నేరెళ్లవలస, రామజోగి అగ్రహారంలో గల మండల ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎంఈవో కేపీ బాలామణి సందర్శించారు. ముందుగా పాఠశాలలో అమలవుతున్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో రాత పుస్తకాలు, ఉపాధ్యాయుల డైరీలు, పాఠ్య ప్రణాళికలు, లీడ్ కార్యక్రమం రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యాయులతో పాటు పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు కూడా విద్యార్థులపై దృష్టి సారించాలని తెలిపారు. ఉన్నతాధికారుల సందర్శన సమయంలో ప్రతి ఒక్క టీచర్ ఆయా తరగతులకు సంబంధించిన ప్రోగ్రెస్ కార్డులు, రికార్డులు జాగ్రత్తగా భద్రపరిచి ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్‌పర్సన్ ఎం. కొండ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికుల బకాయిలపై జేసీఎల్‌కు వినతి



జాయింట్ లేబర్ కమిషనర్ రామారావుకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

తగరపువలస: చిట్టివలస జ్యూట్ యాజమాన్యం నుంచి ఇంకా రావలసిన కార్మికుల బకాయిలు ఇప్పించాలని కోరుతూ ఐక్యకార్మిక సంఘాల నాయకులు శుక్రవారం జాయింట్ లేబర్ కమిషనర్ ఎం.రామారావుకు వినతిపత్రం అందించారు. ఒప్పందంలో పేర్కొన్న అంశాలన్నీ నెరవేర్చాలన్నారు. జేసీఎల్‌ను కలిసిన వారిలో మునకాల ఆదినారాయణరెడ్డి, కొండపు ఈశ్వరరావు, సాడి అచ్చారావు, దల్లి అప్పలరెడ్డి, నరవ రామారావు, గిడిజాల రమణ, చిల్ల అప్పలసూరి, మద్దుల దేవుళ్లు, తమ్మిన కూర్మారావు తదితరులు ఉన్నారు.

ఘనంగా దుర్గాలమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవం



దుర్గాలమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న 14 గ్రామాల పెద్దలు

తగరపువలస: జీవీఎంసీ భీమిలి జోన్ 1,2 వార్డులకు చెందిన బొగ్గురోడ్డులోని దుర్గాలమ్మ ఆలయ ప్రథమ వార్షిక వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. శ్రీలక్ష్మి గణపతి ఉపాసకుడు పెంట వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాలు, 24 కిలోల కుంకుమతో అభిషేకాలు, నీరాజనం, మంగళహారతి నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

చిట్టివలస, చిల్లపేట, జీరుపేట, సంతోపేట, విల్సన్‌పేట, కొత్తపేట, సుభీభవ కాలనీ, నమ్మివానిపేట, కొండపేట, వెలంపేట, ఎస్సీ కాలనీ, చిట్టివలస కళ్లాలు, కార్మికవాడ తదితర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్నారు. వేడుకలలో రంగూరి సీతారామదొర, శిల్లా కరుణాకరరెడ్డి, చిల్ల భాస్కరరెడ్డి, సరగడ శివాంజనేయరెడ్డి, బింగి హరికిరణ్ రెడ్డి, సరగడ నరసింగరావు, నందిక రమణ, పినిశెట్టి చిన్ని, దల్లి కొత్తయ్యరెడ్డి, మునకాల ఆదినారాయణరెడ్డి, ఎర్నింటి వెంకటరమణ, దల్లి అప్పలరెడ్డి, చిల్ల సూరిబాబు, దుంప అప్పలనాయుడు, చిల్ల సూరినరసయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

తగరపువలస: చిట్టివలస విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీసంగివలస ఫీడర్‌లో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈఈ బొట్ట రవి తెలిపారు. ఈ అంతరాయం కారణంగా సంగివలస, ఉప్పిపేట, ఎన్ఆర్ఐ ఆసుపత్రి ఏరియా, ఇడదారిపేట, నమ్మివానిపేట, చిల్లపేట ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని.. వినియోగదారులు గమనించాలన్నారు.

బాలల హక్కులకు బాసటగా దిశ పోలీస్ స్టేషన్లు



ఎండాడ దిశ పోలీస్ స్టేషన్‌లో అధికారులతో మాట్లాడుతున్న సీతారాం

పీఎం పాలెం: వివిధ సమస్యలపై ఫిర్యాదు చేయడానికి దిశ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాలల పట్ల పోలీస్ సిబ్బంది ప్రేమానురాగాలు కనబరిచి వారికి రక్షణగా నిలవాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారామ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన దిశ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ సమావేశ హాలులో పోలీసు, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ వార్డు మహిళా కార్యదర్శులు, జిల్లా బాలల సంరక్షణ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్టేషన్‌లో బాలల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆటవస్తువుల ప్లేరూమ్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు–బాలల హక్కులు చట్టాలపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. స్థానిక ఏసీపీ వివేకానంద్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యుడు సీతారామ్ ఇచ్చిన సూచనలు, సలహాల మేరకు మరింత మెరుగైన సేవలందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల రక్షణ ఇన్‌చార్జి అధికారి రమేష్, 1098 చైల్డ్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ డేవిడ్‌రాజు, సబ్ ఇన్స్‌పెక్టర్లు రూపవతి, నీలిమ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరిత, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శకుంతల, జిల్లా కన్వీనర్ బి.లవకుశ, పోలీసు సిబ్బంది, అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనంతుని ఘాట్‌రోడ్డు అభివృద్ధికి రూ.10 కోట్లతో ప్రతిపాదన



అనంతుని ఘాట్ రోడ్డును పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ ఎస్ఈ రవీంద్ర

పద్మనాభం: పద్మనాభంలోని అనంతుని ఘాట్ రోడ్డును పంచాయతీ రాజ్ ఎస్ఈ రవీంద్ర, ఈఈ శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. 3 కిలోమీటర్ల పొడవైన ఈ ఘాట్ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సీఎం దృష్టికి తీసుకువెళ్లారని ఎంపీపీ కంటుబోతు రాంబాబు తెలిపారు. ఈ మేరకు సీఎంవో కార్యాలయం నుంచి ఘాట్‌రోడ్డు అభివృద్ధికి రూ.10 కోట్లతో ప్రతిపాదనలు పంపించాలని పంచాయతీ రాజ్ శాఖ డీఈకి ఉత్తర్వులు పంపించారు. ప్రతిపాదనలు రూపొందించేందుకు ముందస్తుగా ఎస్ఈ, డీఈ ఘాట్ రోడ్డును పరిశీలించారు. ఘాట్ రోడ్డుపై ఎక్కడ ఏం నిర్మించాలన్నది వీరు క్షేత్ర స్థాయిలో గుర్తించారు. వీరి వెంట డీఈ జగదీష్, ఏఈ వెంకటనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు తాలాడ పద్మనాభం పాల్గొన్నారు.

ప్రజల వద్దకే నాయకులు



లబ్ధిదారుకు సంక్షేమపథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

మధురవాడ: ఒకప్పుడు ఏ సమస్య వచ్చినా ప్రజలు నాయకులు, ఆఫీసుల చుట్టూ తిరిగేవారని ఇప్పుడు నాయకులూ, అధికారులే ప్రజల ముంగిటకు వెళ్లేలా ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి రూపకల్పన చేశారని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం మధురవాడ జోన్–2 పరిధిలోని 5వ వార్డు.. కొమ్మాదిలో గల వైఎస్సార్ కాలనీ సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే కాలనీలోని ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం ద్వారా ప్రజలకు జరిగిన మేలును వివరించారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్న నాయకుడు సీఎం జగన్ అన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు, ఇన్‌చార్జి పోతిన సురేష్, వివిధ విభాగాల నాయకులు బండారు శివలక్ష్మి, వంకర అప్పారావు, రమణమ్మ, బాబ్జి, లోహిత్, బాగం స్వాతి సుధాకర్, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

గర్భసంచి క్యాన్సర్ చికిత్స విజయవంతం



రోగి పేరమ్మతో ఎన్ఆర్ఐ వైద్యబృందం

తగరపువలస: ఒడిశాలోని రాయగడ జిల్లా రైమనుగూడకు చెందిన 54 ఏళ్ల పేరమ్మకు సంగివలస అనిల్ నీరుకొండ ఆసుపత్రి వైద్యులు గర్భసంచి క్యాన్సర్‌కు విజయవంతంగా చికిత్స చేయగలిగారు. బాధితురాలికి ఏడాదిగా నెలసరులు ఆగిపోవడం మళ్లీ రక్తస్రావం, తెల్లబట్ట తదితర సమస్యలతో జనవరిలో ఆసుపత్రి వైద్యులను సంప్రదించింది. గైనిక్ వైద్యులు పరీక్షలు చేసి, గర్భసంచి క్యాన్సర్‌గా గుర్తించారు. అదే నెల 27న ఆమెకు శస్త్రచికిత్స ద్వారా గర్భాశయం, అండాశయాలతో పాటు లింఫ్ నోడ్స్ గ్రంథులను కూడా తొలగించారు. పరీక్షల ద్వారా గర్భసంచికి మాత్రమే క్యాన్సర్ సోకిందని ఇతర అవయవాలకు సోకలేదని నిర్ధారించారు. బాధితురాలికి శస్త్రచికిత్స, పరీక్షలు, స్కానింగ్ ఉచితంగా చేసి, ఆరోగ్యవంతురాలిగా ఇంటికి పంపించినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

మధురవాడ: కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం చేశారని సీపీఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధుల కేటాయింపులో జరిగిన అన్యాయంపై చేపడుతున్న రాష్ట్ర వ్యాప్త నిరసనల్లో భాగంగా మధురవాడ జోనల్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. బడ్జెట్‌లో పోలవరానికి గాని, రైల్వే జోన్‌కి గాని ఏమీ ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, బేగం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం



ప్రత్యేక అలంకరణలో వాసవీ మాత



కలశాలతో అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు

పద్మనాభం: మండలంలోని కృష్ణాపురంలో గల వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ఆరో వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో లక్ష్మీ గణపతి హోమం, రుద్రాభిషేకం, రుద్ర హోమం నిర్వహించారు. కుంకుమ పూజలు జరిపారు. అమ్మవారి ఆలయం నుంచి 102 కలశాల నీటితో అమ్మవారిని పద్మనాభం గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు.

సీఎం జగన్‌కు కృతజ్ఞతాభిషేకం



సీఎం జగన్‌మోహన్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఆనందపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి వివిధ వర్గాల వారు క్షీరాభిషేకం చేశారు. పేద కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడే వైఎస్సార్ కళ్యాణమస్తు పథకంలో కానుకల విలువలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతగా వైఎస్సార్‌సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు కోరాడ అప్పలస్వామి నాయుడు ఆధ్వర్యంలో వేములవలసలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. దివ్యాంగుల సంఘం ప్రతినిధులు అప్పలనాయుడు, టైలర్ల సంఘం అధ్యక్షుడు బోద నారాయణప్పడు తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల క్షీరాభిషేకం: దేవాలయ పాలక మండలిలో నాయీబ్రాహ్మణులకు స్థానం కల్పించినందుకు కృతజ్ఞతగా నాయీ బ్రాహ్మణులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఇనపకుర్తి కనకరాజు, గౌరవ అధ్యక్షుడు తాతపూడి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

అనంతుని సన్నిధిలో యోగి అంబికేశ్వరానంద స్వామి



అనంత పద్మనాభుని ఆలయంలో యోగి అంబికేశ్వరానంద స్వామి

పద్మనాభం: పద్మనాభంలో వెలసిన అనంత పద్మనాభ స్వామిని నెల్లూరుకు చెందిన రాజ రాజేశ్వరి పీఠాధిపతి యోగి అంబికేశ్వరానంద స్వామి శుక్రవారం దర్శించుకున్నారు. అర్చక స్వాములు ఆయనకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. పీఠాధిపతి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపీపీ కంటుబోతు రాంబాబును పీఠాధిపతి దుశ్శాలువతో సన్మానించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు తాలాడ పద్మనాభం, తాలాడ పైడిరాజు, టీడీపీ నాయకుడు ఎర్నాయుడు, అవనాపు అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.